


## జాగ్రత్త

**మూలవాక్యము:-**

**మత్త 10:17** **మనుష్యులను గూర్చి జాగ్రత్త పడుడి.** వారు మిమ్మును మహాసభలకు అప్పగించి, తమ సమాజమందిరములలో మిమ్మును కొరడాలతో కొట్టింతురు.

జాగ్రత్త అనే పదము మన పిల్లలకి, బంధువులకి, స్నేహితులకి చెప్తూ ఉంటాము. అది మంచి విషయమే. అయితే ఆత్మ పట్ల మనము కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

**ఉదా:-** Transformer వుండే దగ్గర మనము ఒక sign board ని గమనిస్తాము. అక్కడ జాగ్రత్త! అని వ్రాసి ఉంటుంది. అది చూసిన వాళ్లు దాని దగ్గరకు వెళ్లడానికి భయపడతారు. తాకితే కాలిపోతాము లేదా చచ్చిపోతాము అని భయము. ఆ విధముగా దేవుడు చెప్పిన జాగ్రత్తలు ఆత్మ పట్ల మనము తీసుకోకపోతే నిత్య నరకాగ్నిలో కాలిపోతాము.

**1. అబద్ధ క్రీస్తులతో, అబద్ధ ప్రవక్తలతో జాగ్రత్త:-**

**మత్త 24:24** అబద్ధపు క్రీస్తులును అబద్ధపు ప్రవక్తలును వచ్చి సాధ్యమైతే ఏర్పరచబడిన వారిని సహితము మోసపరచుటకై గొప్ప సూచక క్రియలను మహత్కార్యములను కనబరచెదరు.

**2. క్రీస్తు విరోధులతో జాగ్రత్త:-**

**1యోహా 2:18** చిన్న పిల్లలారా, యిది కడవరి గడియ క్రీస్తు విరోధి వచ్చునని వింటిరి గదా ఇప్పుడును అనేకులైన క్రీస్తు విరోధులు బయలుదేరియున్నారు; ఇది కడవరి గడియ అని దీనిచేత తెలిసికొనుచున్నాము.

**3. అపొస్తలులు అని చెప్పుకొను వారితో జాగ్రత్త:-**

**ప్రక 2:2** నీ క్రియలను నీ కష్టమును నీ సహనమును నేనెరుగుదును; నీవు దుష్టులను సహింపలేవనియు, అపొస్తలులు కాకయే తాము అపొస్తలులమని చెప్పుకొను వారిని పరీక్షించి వారు అబద్ధికులని నీవు కనుగొంటివనియు

**4. అపొస్తలుల వేషధారులతో జాగ్రత్త:-**

**2కొరింథీ 11:13** ఏలయనగా అట్టి వారు క్రీస్తు యొక్క అపొస్తలుల వేషము ధరించుకొను వారై యుండి, దొంగ అపొస్తలులును మోసగాండ్రగు పనివారునై యున్నారు.

**5. అబద్ధ బోధకులతో జాగ్రత్త:-**

**2పేతు 2:1** మరియు అబద్ధ ప్రవక్తలు ప్రజలలో ఉండిరి అటు వలెనే మీలోను అబద్ధ బోధకులుందురు; వీరు తమ్మును కొనిన ప్రభువును కూడ విసర్జించుచు, తమకు తామే శీఘ్రముగా నాశనము కలుగజేసికొనుచు, నాశనకరమగు భిన్నాభిప్రాయములను రహస్యముగా బోధించుదురు.

**2తిమో 3:3** అనురాగరహితులు అతిద్వేషులు అపవాదకులు అజితేంద్రియులు క్రూరులు సజ్జన ద్వేషులు

**6. కపట సహోదరులతో జాగ్రత్త:-**

**గలతీ 2:4** మనలను దాసులుగా చేసికొనవలెనని క్రీస్తు యేసు వలన మనకు కలిగిన మన స్వాతంత్ర్యమును వేగు చూచుటకు, రహస్యముగా తేబడి దొంగతనముగా ప్రవేశించిన కపట సహోదరుల వలన జరిగినది.

**2కొరింథీ 11:26** అనేక పర్యాయములు ప్రయాణములలోను, నదుల వలననైన ఆపదలలోను, దొంగల వలననైన ఆపదలలోను, నా స్వజనుల వలననైన ఆపదలలోను, అన్యజనుల వలననైన ఆపదలలోను, పట్టణములో ఆపదలోను, అరణ్యములో ఆపదలోను, సముద్రములో ఆపదలోను, కపట సహోదరుల వలని ఆపదలలో ఉంటిని.

**7. ఇంటి వారిని గూర్చి జాగ్రత్త:- లూకా 21:16**

తల్లిదండ్రుల చేతను, సహోదరుల చేతను, బంధువుల చేతను, స్నేహితుల చేతను మీరు అప్పగింపబడుదురు; వారు మీలో కొందరిని చంపింతురు.

**8. జనులందరి గూర్చి జాగ్రత్త:- మత్త 24:9**

అప్పుడు జనులు మిమ్మును శ్రమల పాలు చేసి చంపెదరు; మీరు నా నామము నిమిత్తము సకల జనముల చేత ద్వేషింపబడుదురు.

**ముగింపు:-**

ప్రియమైన క్రైస్తవ కుటుంబమా మనము యేసు క్రీస్తు రాకడకు చాలా దగ్గరకు వచ్చాము. రాకడ సూచనలు అనేకము మన కళ్ల ముందు జరుగుతున్నాయి. జాగ్రత్త పడవలసిన సమయములో మనము ఉన్నాము. పైన చెప్పబడిన వారితో జాగ్రత్త సుమా...